# పోరడు

పి.వి.ఎస్. నారాయణరావు

*దేవుడు ఉన్నాడా, లేడా అన్న సమస్య పరిష్కార మయ్యేదికాదు. లేడన్న భావనకన్న ఉన్నాడన్న నమ్మకమే జీవనయానం సుగమం చేస్తుందని విజ్ఞులు అంటారు.*

---

“రవణయ్యా, ఆ యీ ఎళ్ళేడి వీరడేవ ట్రా?” అన్నాడు ఎండకు చెయ్యి అడ్డం పెట్టుకొని ఆ వంకకుచూస్తూ అరవయ్యేళ్ళభూమయ్య.

“ఆడి దుంపౌర. దొంగ పచ్చినోడు. కండ కావరంతో వూరోళ్ళని కలవర పెట్టేస్తున్నాడు. పెబ్బితి బొత్తిగా లేదు పాడెదవకి! నిన్నో మొన్నో నూతికాడ చలమయ్యగోరి లచ్చుమ్మ నీళ్ళు తోడుకుంటూంటే ఒళ్ళెడెక్కిందే పిల్లా అంటూ అది తోడుతున్న నీళ్ళన్నీ నెత్తిన దిమ్మరించుకొని



# వీరడు

దాన్నే గంటపాటు ముప్పు తిప్పలెట్టాడు. ఎవడి కొంపమీద కెళ్తున్నాడో పాపిష్టోడు?" అక్కసునంతా వెళ్ళగక్కుకున్నాడు వీరడిచేత ఒక సారి దేహ శుద్ధి చేయించుకున్న పురుషోత్తం.

"సుబ్బయ్య కడుపున చెడపుట్టాడు." సిద్ధాంతీకరించాడు చిన్నబ్బాయి.

"మునసబు గోరు పెళ్లి షా బాగాచేశాడు కదే భూమయ్య మావా?" వీరడి సంగతిని పట్టించుకోకుండా ఉన్న వెంకడన్నాడు. వెంకడి మాటలతో వాళ్ళ మనసులు మునసబుగా రింట్లో జరిగిన పెళ్ళిమీదకు మళ్ళినాయి.

"ఇయ్యాల మునసబుగా రింట్లో పెట్టిన భోజనంకింద ఈసారి పెళ్ళి భోజనాలన్నీ దిగ దుడుపే" అన్నాడు త్రేవుమని త్రేన్చుతూ వాళ్ళల్లో ఒక భోజన ప్రియుడు.

"ఒక్కతే కూతురయ్యె. ఘనంగా సెయ్య కేం జేస్తాడు?" తర్కం మొదలెట్టాడు ఓగంపెడు కన్నెల కన్నతండ్రి.

"రవణయ్యా, నోరు కదపవే!" అతని మౌనం సహించలేని ఓ కంఠం ప్రశ్నించింది. రవణయ్య మాట్లాడే స్థితిలో లేడని ఆ కంఠం సొంత దారుడికి తెలియదులాగుంది.

ఆలోచనలతో రవణయ్య బుర్ర వేడెక్కి పోతున్నది. వీరణ్ణి మార్చాలి అన్నదే అతని సంకల్పం. మార్చే దెట్లాగన్నదే సమస్య. ఎంత ఆలోచించినా సమస్య పరిష్కారం అగోచరంగానే ఉంది రవణయ్యకు.

మళ్ళీ వాళ్ళ మనసుల్ని వీర డాక్రమించు కున్నాడు.

"రామ్మందిరం ముందేసిన పందిర్ని పడ గొట్టిం దెవరో తెలుసా, భూమయ్యా?" అడి గాడు పురుషోత్తం.

"తెలియకేం? యీరడే సేతుల్తో పందిరి గుంజల్నే పూపూపుంటాడు. బగవంతు డంటే ఆడికి బొత్తిగా గిట్టదు. ఆడి తండ్రి ఎంత బక్తుడు! మందిరం కట్టించిం దెవరను కున్నావ్? ఎంత శుద్ధిగా కట్టించాడు! నా సిన్న తనంలో చూశా. తాపీవోళ్లతో మందిరం కడ్తూ సుట్ట కాల్చినా, ఉమ్మినా, సీదినా, పిల్లు కానీ కూలియ్యననీ, సన్నోంచి గెంటుతాననీ సెప్పి ఒప్పించాడు. ఆళ్లూ అట్టాగే మాటకు లోబడ్డారు. బగవంతుడి పని కాదూ! అయినా, ఈ యీరడూ పదేనేళ్ళొచ్చిందాకా బుద్ధిగానే ఉన్నాడు. తండ్రి గుటుక్కన్న తర్వాతే ఈడి కీ సుదనష్టం పట్టింది. ఇట్టాగయ్యి వూరోళ్ళకి పిడుగయ్యాడు." భూమయ్య మాటలాపి చుట్ట నోట్లో పెట్టుకొని, "అగ్గిపెట్టియ్యరా వెంకన్నా" అన్నాడు.

"మొన్న దేవుడి చెట్టురా అని బతిమాలి బయపెట్టినా వినక గంగానమ్మ గుడికాడ పాత రావి చెట్టెక్కి కొమ్మలు నరికాడు. పొయ్యే కాలం కాదూ?" చిన్నబ్బాయి సాగదీశాడు.

"బంజర్లో బంగారం పండిచ్చొచ్చుగానీ ఆడిని బాగుసేయటం బెమ్మదేవుడి తరం కూడ కాదు" అన్నాడు ఇందాకటి భోజన ప్రియుడు.

"ఏమన్నా సెయ్యగలిగితే మన రవణయ్యే సెయ్యాలి. తెలివికలోడు. ఆడితో సిన్నప్పట్నించి స్నేహితంగా ఉండేవాడు." అభిప్రాయం వెలి బుచ్చాడు భూమయ్య.

రోళ్ళను పగలగొట్టే రోహిణీ కార్తె. మధ్యాహ్నం రెండు గంటలవుతుంది. ఆవేళప్పుడు మునసబుగా రింట్లో భోజనాలు ముగించుకొని ఇళ్ళకు చేరుకుంటున్న భూమయ్యా వాళ్ళూ మరొక దారివెంబడి ఆ ఎండలో పోతున్న వీరడిని చూసి పై విధంగా మాట్లాడుకుంటున్నారు.

* * * *

కుక్కల అరుపులను లెక్క చెయ్యకుండా మందగమనంతో వెళ్ళే గజరాజులాగా అంత దేహపుష్టికల వీరడు మండు టెండను ధిక్క రించి బాట వెంబడి నడుస్తున్నాడు. దూరంగా ఉన్న దారిలో నడుస్తున్న భూమయ్యా వాళ్ళను చూసి వాళ్ళు మునసబు ఇంటినుంచేనని ఇట్టే తెలుసుకున్నాడు. 'మునసబు కూతురు రాజ్యం ఎవరు? తనకు వేలువిడిచిన మేనమామ కూతురు. ఒకప్పుడు రాజ్యం ఎవరంటే వూరో ళ్ళందరూ—వూరోళ్ళేనిటి? మునసబు గూడ— వీరడి పెళ్ళాం అనేవారు. ఇప్పుడు రాజ్యం తనకు కాకుండా ఎవరో దానయ్య సొంతం అయింది. మునసబు తన్ని చూస్తేనే బగ్గున మండిపడుతున్నాడు. ఎదవ. నాలుగు డబ్బులు పోగేసుకున్నాడనేగా గర్వం! దిక్కులేని వెధవ అంటాడా పిల్ల నిమ్మంటే?' చెట్టంత వీరడి మనసులో సెగగాలి వీచింది.

వీరడు నడిచే బాటప్రక్కనే పంటకాలువ ప్రియుని బాసిన పడతిలాగ నీళ్ళులేక వెలా వెలా పోతున్నది. వీరడు బాట విడిచి పొలాల్లోకి నడిచాడు. నారు మళ్ళకు నీరు తోడుతున్న అప్పన్న "ఏం వీరడు బావా, ఎక్కడికి?" అన్నాడు.

"ఎక్కడికీ లేదు. కాసేపు తిరుగుదామని బుద్దేసిం దన్నా. కాసి న్నీళ్ళందుకో. దాహం వేస్తాంది."

అప్పన్న తోడిన ఒక కడవ నీళ్ళతో కాళ్ళు చేతులు మొగం కడుక్కొని, రెండో కడవ నీళ్ళన్నీ గట గటా త్రాగి అక్కడ కూలబడ్డాడు వీరడు. పొగాకు తీసి చుట్ట చుట్టుకుని, అప్పన్న నడిగి అగ్గిపెట్టె తీసుకుని, చుట్ట ముట్టించుకుని, కదిలాడు గుప్పు గుప్పున పొగ వదులుతూ. ఎదు రుగా మునసబుగారి చేలో తాడెత్తున ఉంది గడ్డివామి. వీరడు చుట్ట ఆర్పకుండానే వామిలోకి విసిరేసి కొంత దూరం పోయాక వెనక్కి తిరిగి చూశాడు. గడ్డివామి తగలడిపోతున్నది. 'రోగం కుదిరింది' అనుకుంటూ నడిచిపోతున్నాడు వీరడు.


పురుషోత్తం మామిడి తోటలు కావలా కాస్తున్న వెంకడు తనకేసి వస్తున్న వీరడిని చూసి, తన చేతులో ఉన్న దుడ్డుకర్రే తన ప్రాణం తీయగలదని దాన్నవతలకు విసిరేసి, వీరడిని నవ్వుతూ పలకరించాడు. వీరడు మామిడి పండును కొయ్యబోయాడు. వెంకడు హడ లుతూ, "కొయ్యద్దు మావా. పురుషోత్తం లెక్కెట్టుకున్నాడు. మంచి జాతికాయ. నువ్వు కోస్తే నా తలకి చుట్టుకుంటది. ఇంకో సెట్టుది కోసుకో, కావాలంటే" అన్నాడు. వీరడు కాయకోసేసి "ఏడిసాడు ఎదవ. కింద కోడు ఈ సెట్టు కాయే కొయ్యబోతే, బుస్సున లేచాడు. రెండేస్తే ఉమారుమంటూ వేలు క్కరుచుకున్నాడు. ఏన్నేమన్నా అంటే నాతో చెప్పు. ఆడిని నరికి పోగులెడతా. అసలీ తోట మా అయ్యది కాదూ? మాయజేసి చిక్కిచ్చుకున్నాడు మాయదారి ఎదవ" అని మరి నాలుగుకాయలు కోసుకుని తుండులో కట్టు కుని ఇంటిదారి పట్టాడు.

దారిలో మునస బింటి ముందర పందిట్లో మంచంమీదున్న ఓ బక్క పలచటి మనిషిని చూసిన వీరడు 'వూపిరేనని ఈ అక్కుపక్షికి నా రాజ్యాన్నిచ్చాడు అన్యాయంగా. కూతురు ప్రాణం తీస్తున్నాడు ఎదవ' అని మునసబును కసిదీరా మనసులో తిట్టుకున్నాడు.

వీరడు కొంత దూరం నడిచి, పాడుపడిన ఓ పెంకు టింట్లోకి ప్రవేశించాడు. గొళ్ళెంతీసి నడవలో మంచంమీద మామిడిపళ్ళ మూటను పడేసి, దొడ్లోకి వెళ్ళిపొయ్యి రాజేశాడు. పొయ్యి మీద కుండతో ఎసరు పెట్టాడు. పావు గంటయ్యేప్పటికి అన్నం ఉడికింది. నిప్పు చల్లార్చి, అన్నం గిన్నెను నడవలోకి తీసుకువచ్చి, పళ్ళెంలోకి వడ్డించుకుని భోజనం ప్రారం భించాడు.

శుద్ధపంచమినాటి చంద్రుడు కప్పుమీది

(తరువాయి 51 వ పేజీలో)



రామన్న రాముడోయ్!

చిత్రం—పి. నాగభూషణం (నిజామాబాద్)

# వీరడు

( 44 వ పేజీ తరువాయి)

కంతలోంచి వీరడి ఇంట్లోకి తొంగి చూస్తున్నాడు. ఇంట్లో గుడ్డిదీపం మినుకుమినుకు మంటూ యథాశక్తి తమస్సుతో పోరాడుతున్నది. చుట్టుప్రక్కల కీచురాళ్ళ సవ్వడితప్ప అంతా నిశ్శబ్దంగానే ఉంది. వీరడి ఇంటి పరిసరాల్లో జనసంచారం ఉండదు. అక్కడ అతని ఇల్లుతప్ప మరెవరి ఇళ్ళూలేవు. వీరడికి ఆ కొంప నివాసం తప్ప మరేమీ లేదు. కండబలంతో బెదిరించి డబ్బులు గుంజుకోవటం, దొంగతనాలు చేయటం ద్వారా వీరడు బ్రతుకుతున్నాడు.

వీరడు భోజనం పూర్తిచేసి అక్కడున్న కుక్కిమంచంలో కూలబడి చుట్ట వెలిగించుకొని ఒకసారి పొగ వదిలేసరికి "వీరన్నా" అంటూ రవణయ్య వడవలోకి వచ్చాడు.

రవణయ్య వీరడికి దూరపు బంధువవుతాడు. వీరడిని సన్మార్గంలోకి మళ్ళించేందుకు చాల ప్రయత్నాలు చేశాడు. మరొక ప్రయత్నం చేద్దామనే ఇప్పుడు వచ్చాడు.

"కబుర్లేంటిరా రవణయ్యా?" వీర డడిగాడు.

"మీ మావయ్య గడ్డివాములు తగలడిపోతే గోలెడుతున్నాడు. చుట్టుప్రక్కల గొడ్లపాకలు పాతిక ముప్పై పశువులూ కూడా తగలబడి పోయాయట. నీకు తెలియదా?" గాద్గదికంగా అడిగాడు రవణయ్య.

"ఆ మునసబుని నా మావనక. ఆడికీ, నాకూ ఏనాడో తెగింది. వాని తగలడితే తగలడిందిలే. పీడా వదిలింది." తేలిగ్గా మాట్లాడేశాడు వీరడు.

"తగలెట్టింది నువ్వేనని అందరూ అంటున్నారు. సీతమ్మగారింట్లో రెండొందల రూపాయల్ని దోచావటగా?"

"ఆఁ అవసరమైతే తెచ్చుకున్నా."

"అట్లా చెయ్యటం తప్పు కాదూ? అంత డబ్బుమీద కోరికా, దాని అవసరమూ ఉంటే, నిక్షేపంగా ఎవ రింట్లోనన్నా పని కుండరాదేమిటి?"

"తప్పేమిట్రా? ఆళ్ళ కెక్కణ్ణుంచొచ్చాం దేంటి డబ్బు? అయినా నువ్వొచ్చినప్పుడల్లా ఇటువంటివి మాట్లాడక, ఏదో కాసేపు కులాసాగా తిన్నగా మాట్లాడు." వీరడు కాస్త గట్టిగా అన్నాడు.

"ఎంత చెప్పినా వినటంలేదు నువ్వు. ఇదంతా చచ్చింతర్వాత అనుభవించాలి. నూతిలో దిగటం తేలికే. దిగినాక పైకి రావటానికి దిక్కుతోచక, ఖర్మ అనుభవించాలి. దేవుడిమీద కత్తి కట్టటం చావన్ని కోరుకోవటమే. ఇప్పటికన్నా ఈ దొంగతనాలూ అవీ మాని, బుద్ధిగా పెళ్ళి చేసుకుని సంసారం చేసుకుని, నీ అయ్యపేరు నిలబెట్టుకో. నీ కండబలం శాశ్వతం కాదు. ఇవ్వాళ కండబలంతో నలుగుర్నీ బెదిరించి, బాధపెట్టి ఆనందిస్తావు. రేపు నలుగురూ కలిసి, నీ కీళ్ళు సడలినప్పుడు మొహం కూడ చూడరు. చేతులారా చేసుకుంటున్నావు. నీతో చిన్నప్పట్నుంచి స్నేహంగా ఉండటంచేత ఇట్లా చెప్పగలుగుతున్నా. మునసబు పిల్ల నివ్వలేదని వానికి నిప్పెట్టావు. ముప్పై గొడ్లని పొట్ట బెట్టుకున్నావు. ఇవ్వాళ దీనివల్ల నీకు కలిగిన ఆనందం రేపు అనుభవించే దుఃఖం ముందు, మహా సముద్రం ముందు నీటి చుక్కలా విగిపోతుంది. ఆలోచించుకో. బుద్ధిగా ఉంటానంటే నీ బ్రతుకు తెరువుకు లోటు రాకుండా నే చూస్తాను" అని చెప్పి రవణయ్య వెళ్ళిపోయాడు.

రవణయ్య చెప్పిన మాటలన్నీ దున్నపోతు మీద పడిన వానచినుకుల్లా, చవిటి నేలపై చల్లిన విత్తుల్లా వీరడిమీద ఫలితం చూపలేకపోయాయి.

* * * *

రవణయ్య వెళ్ళిపోయినాక వీరడు మంచం మీద నడుం వాల్చాడు.

'దేవుడు, దేవుడంటాడు ఆ రవణయ్య. దేవుడే అయితే అప్పుడు తన్నెందుకు మోసం చేశాడు? అప్పుడు తనేం దొంగతనాలు చెయ్యలేదే? బక్తిగా మొక్కుకుంటే, మొల బంటిన ముంచాడు. దేవుట్ట...దేవుడు!' నాస్తికత సంపూర్ణంగా వీరడిని ఆవేశించింది.

కళ్ళు మూసుకున్న వీరడికి తన పదిహేనేట జరిగిన సంఘటన అప్పుడు జరుగుతున్నట్లనిపించింది.

'బాబూ' అంటూ మంచంమీద పడివున్న తన తండ్రి పిలిచాడు. ఆచార్లు నాడి చూసి ఫరవాలేదన్నాడు. తను ఒక్క దూకున రామ్మందిరంలోకి వెళ్ళి నిండుగా దణ్ణంపెట్టి తిరిగి ఇంట్లోకి వచ్చేప్పటికి అక్కడివాళ్ళ శోకాలు విన్పించాయి. పురుషోత్తం తెల్లకాగితంమీద చచ్చిపోతున్న మనిషితో సంతకం పెట్టించుకున్నాడు. అయ్యమీద దిగులుతో అమ్మ కడ తేరింది. ఉన్నది కాస్తా పురుషోత్తం వసూలు చేసుకున్నాడు.

మగతగా 'దేవుడు....దేవుట్ట!' అంటూ వీరడు రెండో ప్రక్కకు తిరిగి పడుకున్నాడు.

'ఎందుకొచ్చావ్?' మునసబు గర్జించాడు.

'రాజ్యం......' తను చెప్పబోయాడు.

'దిక్కులేని వెధవకి దాన్నియ్యను. ఫో. నా గుమ్మం తొక్కకు.'

కొన్ని తరాల చుట్టరికాన్ని తెంచేశాడు మునసబు....

'....దొంగ! దొంగ! పట్టుకోండి....మెళ్ళో గొలుసు గుంజుకుపోతున్నాడు....'

'....దొంగట....దొంగ! ....దేవుడు....దేవుడు లేడు. ఇహిహి....లేడు!' వీరడు మళ్ళీ గట్టిగా అరిచాడు.

* * * *

చీకటి వెంట వెలుగు, వెలుగు వెంట చీకటి

ఆహారాన్ని
ఉత్పత్తి చేయండి
ఆహారాన్ని
పొదుపు చేయండి
అందరికీ
అందేలా చూడండి

నెర్విటాల్
నరముల బలహీనతకున్నూ, రక్త హీనతకున్నూ రామబాణము. అనుభవ యుక్తముగా చేయబడినది:
8 ఔ. సీసా 5-75 పోస్టేజి 1-75
ఇండియన్ మెడిసిన్ హౌస్,
విజయవాడ-2.

స్త్రీలు మూత్రాశయపు
జబ్బులతో బాధపడుతూ
35 సం. పై బడిన స్త్రీ పురుషులు మూత్రాశయపు వ్యాధులతో నిర్వీర్యులై దౌర్బల్యముతోనుందురు. నెప్పిపోటు, కీళ్ళనొప్పులు, బాధతోకూడిన మూత్రవిసర్జన, రాత్రి లేక పగలు తరచుగా మూత్రము విడచుట, కాళ్ళ వాపులు, నిద్రలేకుండుట, బలహీనత మొదలగు లక్షణములకు మూత్రాశయపు వ్యాధులే కారణముకావచ్చును. చలి, జ్వరము గూడా తరచుగా ఆపాదించవచ్చును. 30 సం. నుండి యీ మూత్రాశయపు వ్యాధులతో వేలకొలది రోగులు సిస్టెక్స్ (CYSTEX)ను వాడుచున్నారు. నేడే సిస్టెక్స్ (CYSTEX)ను మీ కెమిస్టు వద్ద కొనండి. ఇది శీఘ్రముగా గుణమునిచ్చును. త్వరిత తృప్తినివ్వగలదు. పూర్తిగా స్వస్థత చేకూరనిచో వైద్యుని సంప్రదించండి.

# మా ఊరు!

**కె. సభా**

పాదమూనిన నేల
పల్లేర్లు మా ఊరు
ఏనాడు మా ఊరి
కేనాడు రహదారి!
నిర్మించ గలయట్టి
నిపుణులున్నారా?

బడిలేదు. గుడిలేదు.
పఠనాలయములేదు.
పల్లె కొంకలే బావి
భవితవ్యమేదో?
ఏ మహాత్ముడు గలడు
ఈ పల్లె సేవకుడు!

ఓ ప్రభూ ఒకసారి
వచ్చి చూడుము ఊరు
కన్నులను దెరిపించు
కర్షకులు నావారు
కనికరించుము ప్రభూ
వినిపించుకొంటి! ❋

# వీరడు

వస్తూనే ఉన్నాయి. కాలపురుషుడు పెద్ద పెద్ద అంగలతో, గమ్యం చేరుకొనే తొందరలో ఆగకుండా పరుగెత్తుతున్నాడు.

❋ ❋ ❋ ❋

గ్రామదేవతల ఉత్సవాలు ప్రారంభమైనాయి. అబాలగోపాలమూ ఆ ఉత్సవాల్లో పాల్గొంటూ ఆమందానందం పొందుతున్నారు. పోతరాజు గుడి దగ్గర నలుగురు గ్రామ పెద్దలు ఆఖరి రోజు ఉత్సవాన్ని గూర్చి మాట్లాడుకుంటూ ఉంటే, రవణయ్య అక్కడికి వచ్చి, "భూమయ్య మావా!" అని భూమయ్యను ప్రక్కకు పిలిచి కాసేపు నెమ్మదిగా మాట్లాడి అక్కడినుంచి చరచరా వీరడి ఇంటికి వెళ్ళాడు.

"ఏరోయ్ రవణయ్యా, మీ దేవుళ్ళారేగుతుంటే, వాళ్ళెంటుండక, నాకాడ కొచ్చేవ్?" అన్నాడు వీరడు.

"నీతో ఓ విషయం చెప్పాలి. శే వీరన్నా. ఇదిగో, మన చిన్నప్పుడు కాలవ గట్టుకాడ చింత కాయలు కోసుకుంటూంటే వచ్చి నీ చెంప మీద కొట్టలేదూ! ఆ రంగడిప్పు డెంతయ్యాడనుకున్నావు? కండలు తిరిగిన దండలతో గున్నేను లాగున్నాడు. రేపు పోతురాజుకు దున్నపోతును బలియ్యాలిగా? ఆ దున్నపోతును రంగడుతప్ప ఇంకోడు ఒక్క వేటున నరకలేడని భూమయ్యా, రంగడికన్నా నీదే పెద్ద చెయ్యని నేమా పోట్లాడుకుంటున్నాం. ఏం, నువ్వాపాటి చెయ్య లేవా? రంగడు తెగ మురిసిపోతున్నాడు. అబ్బ! ఆ దున్నపో తెందుందని? నల్లగా, క్రొవ్వుతో బలిసి, ఏనుగంత ఉంది. దాన్నొక్క వ్రేటుతో తెగేశాడంటే రంగడి పేరు మోగిపోదూ?"

రవణయ్య తన నాటకానికి నాంది పలికాడు.

"ఏడికాడు రంగడు! ఆడి కంత బలంలేదు. అదంతా ఉబ్బొళ్ళు కాదూ? ఎదవ! పుట్టి చెప్పుకోటం దాకే."

వీరడు, రంగడి శక్తిసామర్థ్యాలను తీసిపారేశాడు.

"అయితే, వీరన్నా, నువ్వు చేస్తావా ఆ పని? అది దేవుడి పని అనుకోక, నీ కండబలాన్ని నలుగురికీ చూపుకో. అంతమందిలోనూ నీకు పేరొస్తుంది. నీ కిక ఎదురుండదు."

రవణయ్యను కవ్వించి చివరకు ఒప్పించాడు.

ఆ రోజుతో గ్రామ దేవత ఉత్సవాలు ముగుస్తాయి. పోతరాజు గుడివద్ద సూది మోపటానికి ఖాళీ లేకుండా జనం క్రిక్కిరిసిపోయారు. బాగా క్రొవ్వి చిన్న పర్వతంలాగున్న దున్నపోతును త్రాళ్ళతో కట్టి బలిపీఠం దగ్గరకు తీసుకు వచ్చారు. తన కండబలంమీద కాస్తంత కూడ అపనమ్మకంలేని వీరడు బలిపీఠం దగ్గర స్థైర్యంగా నించున్నాడు. రవణయ్య తళతళా మెరుస్తున్న పెద్ద కత్తిని వీరడిచేతి కిచ్చాడు. అట్టహాసంగా డప్పులు మోగుతుంటే, వీరడు కత్తిని ఆ ఎత్తు ఎత్తి దున్నపోతు మెడమీద బలంగా మోపాడు. ఫలితం....జనాన్ని కలచి వేసింది. ఖణేల్మని కత్తి రెండయ్యింది. కోపంతో రెండో కత్తిని మరీ బలంగా మోపాడు వీరడు. అదీ రెండయ్యింది.

ఇంతలో చాకలి సోములికి పూనకం వచ్చింది. "ఆ పాపిష్ఠివాడిచేత నాకు బలిప్పిస్తారా! అపచారం చేశారు. మీరు నాశనం అయిపోతారో!" అంటూ గంతులు వేస్తున్నాడు.

రవణయ్య దగ్గరికి భూమయ్య వచ్చి, "వీరడిని తెచ్చి అపచారం చేశావ్. వీడుట్టి దొంగ. అందుకే ఇట్టాగయ్యింది. వూరంతా నాశనం అవుతుంది" అంటూ మండిపడుతున్నాడు.

వీరడిలో రక్తం ఉడికిపోతున్నది. 'తను పాపిష్ఠివాడా? తన కండబలం అంతా ఏమైంది? అందరిలో అవమానమా?' మెదడులో ఉద్వృతంగా తుఫాను చెలరేగింది. తను చేసిన వన్నీ పాపాలనీ, దేవుడున్నాడనీ, శిక్షిస్తాడనీ హృదయంలో ఓమూల దాక్కుని నిద్ర పోతున్న వీరడి ఆత్మ సందు చేసుకుని మెల్లగా పలికింది. వీరడు మానసిక క్షోభకు తట్టుకోలేకపోయాడు. అప్రయత్నంగా "రామ!" అంటూ క్రింద పడిపోయాడు. వెంటనే చల్లని నీళ్ళు వీరడి మొహంమీద చల్లాడు రవణయ్య. "దేవుడు.....దేవుడు" మెల్లగా అంటూ కళ్ళు తెరిచాడు వీరయ్య. ఆ కళ్ళలో పూర్వపు కరకుతనం, ఉద్రిక్తతపోయి ప్రశాంతత అలముకొంది. ఎంతలో ఎంత మార్పు! భూమయ్య నవ్వుకొన్నాడు.

ఉత్సవం ముగిసింది.

వీరడిని బండిలో రవణయ్య తన ఇంటికి తీసుకువెళ్ళాడు. రోజులు గడిచినకొద్దీ వీరడిలోని నాస్తికత తొలగిపోయి, ఆస్తికతకు తావిచ్చింది. వీరడిని మార్చగలిగాననే తృప్తి రవణయ్యను ఆనందంలో ముంచెత్తింది.

తరువాత పురుషోత్తం, రవణయ్యతో "ఏం రవణయ్యా, ఆ రోజున కత్తు లట్లా ముక్కలయ్యాయ్? ఆశ్చర్యంగా ఉంది" అన్నాడు.

"ఆఁ కత్తుల్ని విరగ్గొట్టే కమ్మరి రాఘవులుచేత తేలిగ్గా అతికింపించానంతే. సోములినేమో కాస్సేపు నటించమన్నా. మిగిలిందంతా దేవుడే చూసుకున్నాడు" అన్నాడు రవణయ్య. ★

# మన తెలుగుతల్లి

( 21 వ పేజీ తరువాయి)

ఉన్న ఈ లోయనుంచి ఉత్పత్తయ్యేన ఆహార పదార్థాలను విశాఖపట్నానికి చేరవేయడం గొప్ప సమస్య. కాని ప్రస్తుతం నిర్మింపబడుతున్న దండకారణ్యం రైల్వే యీ సమస్యను నివారింపగలదు. ప్రస్తుతం ఈ రైల్వే నిర్మాణం ముఖ్యంగా దండకారణ్యంలో దొరికే ముడి ఖనిజమును విశాఖపట్నానికి చేర్చి విదేశాలకు పంపడానికే ఉద్దేశించి సాగిస్తున్నారు. కాని ఈ రైల్వే విశాఖపట్నానికి ఆహార పదార్థాలనుకూడ తప్పక సరఫరా చేయవలసిన అగత్యం ఏర్పడుతుంది. ఈ రైల్వే 1965 నాటికి పూర్తి కాగలదట. దీనికి సుమారు 53 కోట్ల రూపాయలు ఖర్చు అంచనావేసి ఉన్నారు. ఇంతటి గొప్ప సొరంగాలు, ఇంత తక్కువ దూరంలో యింతవరకు ఎక్కడా నిర్మించలేదట. ఇంత తక్కువ దూరంలో యింత ఎక్కువ ఎత్తుకు తీసుకుపోబడిన రైల్వేకూడా యిదే ప్రథమం కావచ్చు. ★